ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.10.2023 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఛత్తీస్ గఢ్, తెలంగాణలో పర్యటిస్తారు.
2. అంతరిక్ష పరిశోధనలలో భారత్ ప్రతిష్ట రోజురోజుకూ పెరుగుతోందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ అన్నారు.
3. వచ్చే రెండు మూడు రోజుల్లో బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ లలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.
4. వన్డే ప్రపంచ కప్ సన్నాహకాల్లో భాగంగా ఈ రోజు తిరువనంతపురంలో జరిగే వార్మప్ మ్యాచ్ లో భారత్, నెదర్లాండ్స్ తలపడతాయి. హైదరాబాద్ లో జరిగే మరో మ్యాచ్ లో ఆస్ట్రేలియా, పాకిస్థాన్ పోటీ పడతాయి.

--------

## Prime Minister

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఛత్తీస్ గఢ్, తెలంగాణలో పర్యటిస్తారు. ఛత్తీస్ గఢ్ లో 26 వేల కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. బస్తర్ జిల్లాలోని నాగర్నర్ వద్ద కూడా ఎన్ ఎం డి సి స్టీల్ లిమిటెడ్ స్టీల్ ప్లాంట్ ను జాతికి అంకితం చేస్తారు. నాణ్యమైన స్టీల్ ను ఉత్పత్తి చేయడానికి ఈ ప్లాంట్ పేరెన్నికగన్నది. అంతాగర్, తరోకి ల మధ్య రైల్వే లైన్ ను, జగదల్ పూర్ – దంతెవాడల మధ్య రైల్వే లైన్ డబ్లింగ్ పనులను కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

సాయంత్రం ప్రధానమంత్రి రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాకు చేరుకుంటారు. ఈ సందర్భంగా 8 వేల కోట్ల రూపాయలు విలువ చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న 20 క్రిటికల్ కేర్ బ్లాకులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. వీటితో పాటు విద్యుత్, రైల్, ఆరోగ్య సంబంధిత ఇతర ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

- ఎన్ ఎస్ డి

## E - AUCTION

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందుకున్న జ్ఞాపికల ఈ-వేలం ఈరోజు  ప్రారంభమవుతుంది. పౌరులందరూ ఈ ఈ-వేలంలో పాల్గొనవచ్చు. ఈ నెల 31వ తేదీ వరకు బిడ్లు స్వీకరిస్తారు. ఈ-వేలం పాట నుంచి లభించిన డబ్బును గంగానదీ పునరుజ్జీవానికి సంబంధించిన నమామి గంగా ప్రాజెక్టుకు విరాళంగా ఇస్తారు. ఈ జ్ఞాపికల విలువ వంద రూపాయల నుంచి 65 లక్షల రూపాయల వరకు ఉంటుంది. ప్రధానమంత్రి అందుకున్న జ్ఞాపికల ఈ-వేలం జరగడం ఇది 5వసారి.

- **-NSD**

## ‘Khadi Mahotsav’

ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీ నిర్వహిస్తున్న ఖాదీ మహోత్సవ్ కార్యక్రమాన్ని కేంద్ర సూక్ష, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ  మంత్రి నారాయణ్ రాణే ముంబయ్ లో నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీఐసీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను, ఎగ్జిబిషన్ లను కొనియాడారు. గడచిన కొన్నేళ్ళలో కేవీఐసీ ఖాదీ రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిందన్నారు. అక్టోబర్ 31వ తేదీ వరకు ఖాదీ మహోత్సవ్ జరుగుతుంది. దేశంలో ఉత్పత్తి చేసిన వస్తువులను కూడా ఈ ప్రదర్శనలో ఉంచుతారు. ‘వోకల్ ఫర్ లోకల్’ నినాదంతో ఖాదీ మహోత్సవ్ ను నిర్వహిస్తున్నారు.

## JITENDRA SINGH – ISRO

అంతరిక్ష పరిశోధనలలో భారత్ ప్రతిష్ట రోజురోజుకూ పెరుగుతోందని, ప్రముఖ దేశాలతో పోటీ పడుతోందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ అన్నారు. న్యూ ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇస్రో ప్రపంచంలోనే ప్రముఖ అంతరిక్ష సంస్థగా పరిగణించ బడుతోందన్నారు. ఒకప్పుడు భారత్‌ను చిన్నచూపు చూసిన అమెరికా, రష్యా వంటి దేశాలు ఇప్పుడు ఇస్రోతో భాగస్వాములు కావాలనుకుంటున్నాయని అన్నారు. అంతరిక్ష పరిశోధనలను ప్రోత్సహించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి... పారదర్శకతను, దేశ పౌరులలో ప్రజాదరణను పెంచిందని ఆయన చెప్పారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ... శాస్త్ర సాంకేతిక రంగంలో దేశానికి నాయకత్వం వహించడానికి అంకితభావంతో కూడిన వ్యక్తులు, సంస్థల సహకారం అవసరమని అన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలకు వారి జయంతి సందర్భంగా స్పీకర్ కృతజ్ఞతలు తెలిపారు.

- ఎన్ ఎస్ డి

## ABU DHABI INTERNATIONAL PETROLEUM EXHIBITION

అబుదాబిలోని అబుదాబి నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో... అబుదాబి ఇంటర్నేషనల్ పెట్రోలియం ఎగ్జిబిషన్ అండ్ కాన్ఫరెన్స్ (ADIPEC 2023) ప్రారంభమైంది. అక్టోబరు 5 వరకు జరిగే ఈ కార్యక్రమానికి 164 దేశాల నుండి లక్షా 60 వేల కంటే ఎక్కువ మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది "డీకార్బోనైజింగ్, ఫాస్టర్, టుగెదర్" అనే ఇతివృత్తంతో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ప్రస్తుత ఇంధన వనరులను కర్బనరహితంగా మార్చడానికి, ప్రస్తుత ప్రపంచ ఇంధన పరిశ్రమకు భవిష్యత్ ఇంధన వనరులకు వారధిగా ఈ కార్యక్రమం నిలువనుంది. ఇంధన శక్తి-సంబంధిత సాంకేతికత, ఆవిష్కరణలు, సహకారం, డిజిటలైజేషన్ ప్రాముఖ్యతలను వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మరో ఏడు వారాల్లో UAE.. COP28 సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్ సహా 16 ఎగ్జిబిషన్ హాల్స్, 30 దేశాల

పెవిలియన్‌లలో 2,200 ప్రపంచ స్థాయి కంపెనీలతో సందర్శకులు అనుసంధానం కావచ్చు. ఎగ్జిబిషన్ లో ఇండియా పెవిలియన్‌ను కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి.. బ్రిటీష్ పెట్రోలియం తాత్కాలిక CEO, ముర్రే ఆచిన్‌క్లోస్ వంటి పరిశ్రమ దిగ్గజాలతో ఇండియా పెవిలియన్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

- ఎస్ ఎస్ డి

**TELANGANA PRC**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణల కోసం వేతన సవరణ కమిటీని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ప్రకటించారు. మాజీ ఐఏఎస్ ఎన్. శివశంకర్ ఛైర్మన్ గా, మరో మాజీ ఐఏఎస్ అధికారి బి. రామయ్య సభ్యునిగా ద్విసభ్య కమిటీని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి నిన్న ఉత్తర్వులు జారీ చేశారు. 6 నెలల్లో ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందజేయాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అందుతున్న వేతనాలు, ఇతర రాష్ట్రాల ఉద్యోగుల వేతనాలను కూడా కమిటీ అధ్యయనం చేస్తుంది. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, రాష్ట్ర రెవెన్యూ వృద్ధిని కూడా కమిటీ పరిశీలనలోకి తీసుకుంటుంది. 5శాతం మధ్యంతర భృతిని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

- ఎంఎస్ఎల్

**BANGLADESH-COLLEGE**

బంగ్లాదేశ్ కొమిల్లా జిల్లాలోని కాశీనగర్ డిగ్రీ కళాశాలలో నూతన భవనాన్ని బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మ నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకమిషనర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు తమ ప్రాంతంలోనే నాణ్యమైన విద్యనందించేందుకు కళాశాల భవనం దోహదపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నాలుగు అంతస్తుల విద్యా భవనాన్ని

హై ఇంపాక్ట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్స్ (హెచ్ఐసిడిపి) మెకానిజం కింద నిర్మించామని చెప్పారు. HICDP మెకానిజం కింద భారత ప్రభుత్వం సామాజిక-సాంస్కృతిక, విద్య & ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో విదేశాలలో అభివృద్ధి ప్రాజెక్టులకు గ్రాంట్లను అందిస్తుంది. బంగ్లాదేశ్‌లోని వివిధ జిల్లాల్లో ఇప్పటి వరకు భారత ప్రభుత్వం 93 ప్రాజెక్టులను చేపట్టిందని ఆయన తెలిపారు. వీటిలో ఇప్పటి వరకు 76 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. కాగా, 17 ప్రాజెక్టులు అమలులో వివిధ దశల్లో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో బంగ్లాదేశ్ మాజీ రైల్వే మంత్రి, పార్లమెంటు సభ్యుడు ఎండీ ముజీబుల్ హక్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## COCHIN INTERNATIONAL AIRPORT

కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం ఏడు మెగా మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించింది. నిన్న సాయంత్రం విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. 15 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త ఆప్రాన్ నిర్మాణం, ప్రస్తుత అంతర్జాతీయ టెర్మినల్‌కు ఐదు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో కూడిన టెర్మినల్ విస్తరణలు కొత్త ప్రాజెక్టుల్లో ముఖ్యమైనవి. ప్రయాణీకుల రద్దీ, పర్యాటకం, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో వృద్ధి సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. విమానాశ్రయంలో తక్కువ సమయం వేచిఉండే ప్రయాణికుల సౌకర్యార్థం లగ్జరీ ఏరో లాంజ్, విమానాశ్రయం పక్కనే గోల్ఫ్ రిసార్ట్, క్రీడా ప్రాంగణాన్ని కూడా అభివృద్ధి చేయనున్నారు.

## NOBEL-MEDICINE (WITH V/C)

వైద్య శాస్త్రంలో విశేష సేవలు అందించడంతో పాటు కోవిడ్-19 వ్యాక్సిన్ తయారీకి మార్గం సుగమం చేసే మెసెంజర్ ఆర్ఎన్ఏ సాంకేతికతపై పని చేసినందుకు గాను.. కటాలిన్ కారికో, డ్రూ వెయిస్‌మాన్‌లకు సంయుక్తంగా నోబెల్ పురస్కారం దక్కింది. ఆధునిక కాలంలో

మానవాళికి అతిపెద్ద ముప్పుగా మారిన కొవిడ్-19ని ఎదుర్కోవడంలో వీరి పరిశోధనలు రెండు రెట్లు దోహదపడ్డాయని జ్యూరీ పేర్కొంది. కాటలిన్ కరికో హంగేరీకి చెందిన శాస్త్రవేత్త కాగా, డ్రూ వెయిస్మన్ అమెరికాకు చెందినవారు. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో వీరు కలిసి పరిశోధనలు జరిపారు. తమ పరిశోధనల్లో... ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లను కణాల్లోకి పంపినప్పుడు.. అవి ప్రతిచర్యను అడ్డుకొని, శరీరంలో ప్రొటీన్ ఉత్పత్తిని పెంచుతాయని వీరు కనుగొన్నారు. ఆ పరిశోధనల కారణంగానే 2020 చివర్లో mRNA వ్యాక్సిన్లకు ప్రభుత్వాల నుంచి ఆమోదం లభించింది. డిసెంబర్ 10న ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి సందర్భంగా స్టాక్ హోమ్ లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో శాస్త్రవేత్తలకు నోబెల్ పురస్కారం అందజేస్తారు.

## IMD-RAINFALL

వచ్చే రెండు మూడు రోజుల్లో బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తర ఒడిశా, ఉత్తర ఛత్తీస్గఢ్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. మధ్య మహారాష్ట్ర మరఠ్వాడా ప్రాంతాలలో ఈరోజు,  రేపు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. వచ్చే రెండు రోజుల్లో అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తమిళనాడు,  కేరళలోని ఘాట్ ప్రాంతాలలో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని IMD అంచనా వేసింది.

**ప్రపంచ కప్**

భారత్ ఆతిథ్యం ఇవ్వనున్న వన్డే ప్రపంచ కప్ సన్నాహకాల్లో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం తిరువనంతపురంలో జరిగే తమ రెండో వార్మప్ మ్యాచ్ లో భారత క్రికెట్ జట్టు.. నెదర్లాండ్స్ జట్టుతో పోటీ పడనుంది. హైదరాబాద్ వేదికగా జరిగే మరో వార్మప్ మ్యాచ్ లో పాకిస్థాన్, ఆస్ట్రేలియా జట్లు తలపడుతాయి. ఈ నెల 5వ తేదీన ప్రపంచ కప్ మొదలనుంది.

అహ్మదాబాద్ లో జరిగే ఆరంభ మ్యాచ్ లో ఇంగ్లండ్, న్యూజిలాండ్ పోటీ పడతాయి. భారత్ తమ తొలి మ్యాచ్ ను చెన్నైలో ఈ నెల 8న ఆస్ట్రేలియాతో తలపడుతుంది.

**PKG/SK FSP-I 03.10.2023**

**TELANGANA PRC**

Telangana state government has constituted the second Pay Revision Committee (PRC) to make recommendations for new pay scales to the state Government employees. Chief Minister K. Chandrasekhar Rao has announced the decision yesterday in Hyderabad. The Two-member committee, with Retired IAS officer N Shivashankar as Chairman and another retired IAS officer, B Ramaiah as member has been appointed and State Chief Secretary Santhi Kumari issued orders to this effect. The committee has been advised to submit its report in 6 months. The committee will consider the current Pay scales of Telangana Employees and of other states and Central government in this regard. It will also study the State Revenue Growth, and its commitments for ongoing and future investments, development programmes and welfare schemes. It may be recalled that the government decided to pay 5 percent Interim Relief (IR) to state government employees.

**<><>M. S. Lakshmi/Hyderabad/Mail/0620**

-

**PARAS TSP-II 02.10.2023**

**TRUMP-TRIAL**

Former US President Donald Trump has attacked New York's attorney general and the judge overseeing his civil fraud trial as it began on Monday. A state lawyer has accused the former president of generating more than 100 million dollars by lying about his real estate empire. Attorney General Letitia James is seeking at least 250 million dollars in fines, a permanent ban against Trump and his sons Donald Jr and Eric from running businesses in New York and a five-year commercial real estate ban against Trump and the Trump Organization. Mr Trump told reporters before the trial began that the case was a scam, a sham and a political vendetta by James, and during a lunch break called the Democrat a corrupt person. He also called the judge Arthur Engoron a partisan Democrat who is using the case to interfere with the 2024 presidential election. Testimony in the Manhattan courtroom began following opening statements, with Donald Bender, a partner at Mazars USA and longtime accountant for Trump's

businesses, as the state's first witness. <><><>

- NET/0527

**KGS SSP-I 02-10-2023**

**IMD-RAINFALL**

The India Meteorological Department (IMD) has said, heavy to very heavy rainfall is very likely to continue over Bihar, Jharkhand, Sub Himalaya West Bengal and Sikkim, north Odisha, north Chhattisgarh during the next two to three days. In its latest bulletin, the weather agency said that a low-pressure area lies over southwest Jharkhand and adjoining north Chhattisgarh. Madhya Maharashtra and Marathwada region will also witness light to moderate rainfall including thunderstorms and lightning today and tomorrow. The isolated heavy rainfall is likely over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura, and Arunachal Pradesh in the next two days. In the southern parts of the country, the IMD has forecast moderate rainfall with isolated heavy rainfall over ghat areas of Tamil Nadu and Kerala. IMD also said that conditions continue to remain favorable for further withdrawal of Southwest Monsoon from remaining parts of the country during the next 2 days.

**SANJEEV/1854**

**KGS :: MADHVI SSP-I 02.10.2023**

**COCHIN INTERNATIONAL AIRPORT**

The Cochin International Airport (CIAL) in Kerala today launched seven mega projects this evening taking into account growth potential in passenger traffic, tourism and agrarian economy. The new projects include the construction of a new apron sprawling over 15 lakh square feet and a terminal expansion which will add five lakh square feet to the existing international terminal. The airport has also plans to construct a luxury aero lounge for the convenience of short-stay travellers, which will be the biggest such facility in the country. A Golf Resort and a Sports Centre will also be developed adjacent to the airport. A Digiyatra e-boarding software developed in-house, modernisation of airport services, an import cargo terminal and a Perimeter Intrusion Detection System were also inaugurated today. Kerala Chief Minister Pinarayi Vijayan, who is also the Chairman of CIAL, launched the infrastructure development projects at a function held at the airport this evening. Earlier today, the Chief Minister launched a state-wide cleanliness drive at a function held at the Ernakulam General Hospital, where he inaugurated a new cancer block.

- Raj Mohan/Kochi/MAIL/1854 HRS

-

**KGS :: MADHVI SSP-II 02.10.2023**

**ABU DHABI INTERNATIONAL PETROLEUM EXHIBITION**

The Abu Dhabi International Petroleum Exhibition and Conference (ADIPEC 2023) kicked off today at the Abu Dhabi National Exhibition Centre. The event, which runs until October 5th, is expected to attract more than 160,000 attendees from 164 countries for its biggest edition ever. ADIPEC 2023 is held under the theme of "Decarbonising, Faster, Together." and brings together the global energy industry to advance decarbonizing the present energy system and collaborate on tomorrow's energy system. The exhibition features a rich programme that covers energy-related technology, innovation, collaboration, and digitalization.The event is taking place just seven weeks before the UAE hosts COP28, providing a platform for energy and related industries to align on the lower-carbon, high-growth future of energy. The ADIPEC Exhibition will enable visitors to connect with over 2,200 global companies across 16 exhibition halls and 30 country pavilions including India. Union Minister for Petroleum and Natural Gas, Hardeep Singh Puri inaugurated the India pavillion at ADIPEC 2023. On the sidelines of the event the minister engaged in bilateral discussions with industry giants such as British Petroleum's Interim CEO, Mr. Murray Auchincloss, at the India Pavilion. Other key meetings included sessions with Mr. Patrick Pouyanne, Chairman & CEO of Total, Mr. Anders Opedal, President & CEO of Equinor, Mr. Mele Kyari, Group CEO of NNPC Nigeria, and Mr. Olivier Le Peuch, CEO of Schlumberger. This year, ADIPEC also included four specialised areas that facilitate cross-sector collaboration and game-changing partnerships - Decarbonisation Accelerator, Maritime and Logistics Zone, Digitalisation in Energy Zone, Manufacturing, Industrialisation Exhibition and Conference.

- **Vinod Kumar/DUBAI/MAIL/1912 HRS**

-

**KGS:MANOJ SSP-II 02.10.2023**

**NOBEL-MEDICINE (WITH V/C)**

The 2023 Nobel Prize in Physiology or Medicine has been jointly awarded to Hungarian-American biochemist Katalin Kariko and American physician-scientist Drew Weissman, for work on messenger RNA (mRNA) technology that paved the way for groundbreaking COVID-19 vaccines. We have a report:

\- **V/C SWATI**

\- ***The Nobel Prize Committee in its statement said, the groundbreaking findings of Prof Karikó and Prof Weissman, have fundamentally changed the understanding of how mRNA interacts with a human being's immune system. It said, the laureates contributed to the unprecedented rate of vaccine development during one of the greatest threats to human health in modern times. The mRNA vaccines were approved for use in December 2020, and together with other Covid vaccines have saved millions of lives and prevented severe disease. During the Covid-19 outbreak that began in early 2020, time was of the essence in finding a weapon against the deadly and fast-spreading virus. This is where mRNA technology proved crucial. Vaccines train the immune system to recognise and fight threats such as viruses or bacteria. Unlike traditional vaccines which use a weakened virus or a key piece of the virus' protein, mRNA vaccines provide the genetic molecules that tell cells what proteins to make, which simulates an infection and trains the immune system for when it encounters the real virus. The technology was experimental before the pandemic but has now been given to millions of people around the world. During the pandemic, the Moderna and Pfizer and BioNTech vaccines were based on mRNA technology. The same mRNA technology is now being researched for other diseases, including cancer. Swati Rakheja, News Desk.***

\- Kariko and Weissman, longstanding colleagues at the University of Pennsylvania in US, have won a slew of awards for their research, including the prestigious Lasker Award in 2021, often seen as a precursor to the Nobel. The pair will receive their prize at a formal ceremony in Stockholm on 10th of December, the death anniversary of of scientist Alfred Nobel who created the prizes in his last will and testament.

\- <><><> **SWATI/NET/1950HRS**

**PARAS TSP-I 02.10.2023**

**JITENDRA SINGH - ISRO**

Union Minister of State for Science and Technology, Dr. Jitendra Singh today said that India's stature in space research is growing day-by-day and is now competing with the space elites. Felicitating ISRO scientists at an event in New Delhi, Dr. Singh said, ISRO is now considered a leading space agency in the world despite the time advantage NASA and other Space agencies once enjoyed. He added that countries like the US and

Russia who once looked down on India now want to partner up. The Minister said that India enjoyed the additional benefit of the country's rich traditional knowledge. He highlighted, Prime Minister Narendra Modi's work in promoting space research has increased transparency and boosted its popularity amongst citizens. Addressing the gathering, Lok Sabha Speaker Om Birla said that India needs co-operation from dedicated individuals and organizations to lead in the science and technology sector. Mr. Birla thanked Mahatma Gandhi and Lal Bahadur Shastri on their birth anniversary for their service and exceptionally leading the nation.

- **<><>ADARSH/2333**
- **PARAS:AVINASH TSP-II 02.10.2023**

**BANGLADESH-COLLEGE**

High Commissioner of India in Bangladesh Pranay Verma inaugurated a college building at Kashinagar degree college in Comilla district, Bangladesh on Monday. Speaking on the occasion, the High commissioner expressed his confidence that the college building will be very much helpful to the students in getting quality education in their locality only. Mr Verma said, the four stories educational building was constructed under the High Impact Community Development Projects (HICDP) mechanism. He said that under HICDP mechanism, the Government of India provides grants for the development projects in sectors such as socio-cultural, education & health care . He added that till now Government of India has undertaken 93 such projects in various districts of Bangladesh. Of them 76 projects have been completed so far. At present, there are 17 projects are at various stages of implementation. Formar Railway Minister of Bangladesh and Member of Parliament Md Mujibul Haque and other dignitaries participated as Special Guests. Local people participated in large numbers during the inauguration function.

- **<><><>NAVALSANG PARMAR/DHAKA/MAIL/2336 HRS**
-

**PARAS TSP-II 02.10.2023**

**MEXICO-MIGRANTS**

Mexican President Andres Manuel Lopez Obrador has said that around 10,000 migrants and asylum seekers reached the U.S.-Mexico border daily last week. During a press conference in Monterrey today, he said, some 6,000 people are entering southern Mexico daily and even higher numbers have been reaching the U.S.-Mexico border. In September, the number of migrants encountered at the U.S.-Mexico border was on

pace to approach, or surpass, previous monthly highs. The Mexican President emphasized that officials must address root causes driving migration, including people's need to find work and improve their living conditions. He stressed on the need to build bridges of understanding and collaboration so that people are not forced to migrate. <><><>

- NET/0153

**KGS :: MADHVI SSP-I 02.10.2023**

**Uttar Pradesh CLASH**

Today, six people died in a clash between two parties over a land dispute in Fatehpur village under Rudrapur police station area of Deoria district. District Magistrate Akhand Pratap Singh said that during a dispute between two parties due to mutual enmity in Lehra Tola of Fatehpur village of the district, one person from one party died on the spot, while six people from the other party were injured. The injured were sent to the medical college, where five people died. In this case, 14 people have being detained and interrogated. Taking cognizance of this incident, Chief Minister Yogi Adityanath has given instructions to take strict action against the culprits. Police force is deployed in Fatehpur village as a precautionary measure and officers are present at the spot. On the instructions of CM, Principal Secretary Home and Special DG Law and Order reached the village. They took stock of the incident site and talked to people in the village. Special DG Law and Order Prashant Kumar said that 14 people have been detained.

- **LUCKNOW/MAIL/2006 HRS**

-

**'Khadi Mahotsav'**

Union Minister of Micro, Small and Medium Enterprises Department, Narayan Rane, inaugurated the 'Khadi Mahotsav' organized by Khadi and Village Industry (KVIC) in Mumbai yesterday. Addressing the gathering, Narayan Rane applauded the commendable work being done by Khadi and village industries, highlighting their substantial growth in recent years. The 'Khadi Mahotsav' will be held till 31st of October. It will not only showcase Khadi products but also feature 'Vocal for Local' exhibitions to promote indigenous products.

-

**Prime Minister**

Prime Minister Narendra Modi will visit Chhattisgarh and Telangana today. Mr Modi will

dedicate and lay the foundation stone of multiple development projects to the nation worth more than 26 thousand crore rupees in Chhattisgarh. He will dedicate the NMDC Steel Limited Steel Plant at Nagarnar in Bastar district. The steel plant is a greenfield project that will produce high quality steel. The Prime Minister will dedicate new rail line between Antagarh and Taroki and a rail line doubling project between Jagdalpur and Dantewara. In the evening, Prime Minister will reach Nizamabad, Telangana, where he will lay the foundation stone of various development projects worth around eight thousand crore rupees, in important sectors like power, rail and health. He will lay foundation stone of twenty Critical Care Blocks across Telangana to be built under Pradhan Mantri - Ayushman Bharat Health Infrastructure Mission.

-